

తెలంగాణ భవన్‌లో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కత్తి కార్తిక

# బీఆర్ఎస్‌లో చేరిన కత్తి కార్తిక

దుబ్బాక, నవంబర్ 17 : దుబ్బాకలో కాంగ్రెస్‌కు భారీ షాక్ తగిలింది. దుబ్బాక నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు ప్రయత్నించిన టీపీసీసీ ప్రచార కార్యదర్శి కత్తి కార్తిక ఆ పార్టీకి రాజీనామా చేసింది. శుక్రవారం హైదరాబద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరింది. కత్తి కార్తిక రెండేండ్ల కిందట కాంగ్రెస్‌లో చేరింది. దుబ్బాక నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నది. 'ఇందిరమ్మ తొబుట్టువు' అనే కార్యక్రమం పేరిట కత్తి కార్తిక దుబ్బాక నియోజకవర్గంలో పుట్టిన ఆడ బిడ్డకు రూ.5 వేలు పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేసి తల్లులకు పత్రాలను అందజేశారు. మృతుల కుటుంబాలకు తనవంతుగా ఆర్థిక సాయం చేసి ప్రజల మన్ననలు పొందారు. రంజాన్ పర్వదిన సందర్భంగా ఇఫ్తార్ విందు, వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి తనకంటూ ప్రత్యేకను చాటుకున్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన కాశ్మీర్ టూ కన్యాకుమారి వరకు పాదయాత్రలో ఆయనతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. దుబ్బాక శాసనసభ నుంచి పోటీ చేసేందుకు తమవంతు ప్రయత్నాలు చేశారు. ఎన్నికల్లో ఆమెకు కాంగ్రెస్ పోటీ చేసే అవకాశం కల్పించలేదు. దీంతో ఆమె మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కత్తి కార్తికతోపాటు ఆమె అనుచరులు బీఆర్ఎస్‌లో చేరడంతో కాంగ్రెస్‌కు గట్టి దెబ్బ తగిలింది.

# పనిచేసే ప్రభుత్వానికే పట్టం కడుదాం



ఐనాపూర్‌లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న నాయకులు

కొమురవెల్లి, నవంబర్ 17 : పనిచేసే ప్రభుత్వానికే పట్టం కడుదామని చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెరుగు కృష్ణాగౌడ్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బూర్గు స్వామిగౌడ్ అన్నారు. శుక్రవారం మండలం ఐనాపూర్‌లో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దయ్యాల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను వివరించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని, మోసపోతే గోసపడతామన్నారు. తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్ బలపర్చి బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి కో-ఆర్టినేటర్ జయరాములు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 17 : మద్దూరు, ధూళిమిట్ట మండలాల పరిధిలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. గాగిళ్లాపూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లు కృష్ణవేణీచంద్రమౌళి, మాజీ ఎంపీటీసీ సూర్న ఐలయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ మేక మల్లేశం, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చెవిటి మహేశ్ పాల్గొన్నారు. ధూళిమిట్టలో సర్పంచ్ దుబ్బుడు దీపికావేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బైరానపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నందనబోయిన నర్సింహులు, మాజీ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు కర్ర అరుణ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దాసరి పురుషోత్తం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలను ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంతోష్‌కుమార్

# కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం పక్కా

- బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కేపీఆర్ గెలుపు ఖాయం
- పని చేసే ప్రభుత్వానికి పట్టంకట్టాలి
- మనం ఢిల్లీకి గులాములం కావద్దు
- బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత
- జోరుగా ఇంటింటి ప్రచారం



దుబ్బాక : గోసాన్‌పల్లి ప్రచారం చేస్తున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత, జడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ



కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులతకు ఘనస్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

దుబ్బాక, నవంబర్ 17 : ప్రతిపక్ష నాయకులు ఎన్ని కుట్రలు చేసిన తెలంగాణలో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ పక్కా అని, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయమని కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత స్పష్టం చేశారు. శుక్రవారం దుబ్బాక మండలం గోసాన్‌పల్లి, రఘోత్తంపల్లి, ఆకారం, రామక్కపేట, చౌదర్‌పల్లి, ఎనగుర్తి, బొప్పాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి మంజులతతో కలిసి జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ ఇంటింటి ప్రచారం చేశారు. వీరికి గ్రామాల్లో ప్రజ లు బ్రహ్మరథం పట్టారు. డప్పుచప్పుళ్లు, బోనా లు, బతుకమ్మలు, మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. జై తెలంగాణ.. జై కేపీఆర్.. జైజై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు.

**పనిచేసే నాయకున్ని గెలిపించాలి..**
**– బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత**

నిరంతరం ప్రజల కోసం ఆలోచించే నాయకుడు ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని, మాయమాటలతో మోసగించిన రఘునందన్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని మంజులత ప్రజలకు సూచించారు. తెలంగాణ రాక ముందు మన గ్రామాలు ఏ విధంగా ఉండేవని, ఇప్పుడు ఎలా ఉన్నాయో ఒక్కసారి ప్రజలు ఆలోచించాలన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా పచ్చని పొలాలు, ప్రతిఒక్కరి ముఖాల్లో ఆనందం కనిపిస్తున్నదన్నారు. ఇందుకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే నిదర్శనమన్నారు. కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమన్నారు. తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ గులాములుగా మారారని, వారికి ఓటేస్తే మనమంతా ఢిల్లీ నాయకుల బానిసలుగా మారుతామని హెచ్చరించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బా క బిడ్డనే అని, నిస్వార్థంతో ఆయన ప్రజాసేవకు అంకితమయ్యారని తెలిపారు. ప్రజల కోసం ఆలోచించే నాయకుడు ప్రభాకర్‌రెడ్డిని ఆశీర్వాదించాలని కోరారు.

**సబ్బండ వర్గాలకు సముచిత స్థానం..**
**–జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ**

సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ఇందుకు మరోసారి కేసీఆర్ సర్కారును ఆశీర్వాదించాలని జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ కోరారు. కేసీఆర్ సర్కారులోనే సబ్బండ వర్గాలకు సముచిత స్థానం దక్కిందన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు గ్రామాలకు వచ్చే ప్రతిపక్ష నాయకులను ప్రజలు నమ్మొద్దన్నారు. దుబ్బాక అభివృద్ధి కొత్త ప్రభాకర్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. ఉపఎన్నికల్లో మాయమాటలతో గెలిచిన బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు ఈసారి డిపాజిట్ రాదన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుని దుబ్బాక నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నిలుపుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సోలిపేట సతీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పరిశీలకుడు రవీందర్‌రెడ్డి, ఎంపీపీ పుష్పలతాకిషన్‌రెడ్డి, జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సర్పంచులు లక్ష్మీనారాయణరెడ్డి, నాగభూషణం, పద్మాప్రభాకర్, బాలమణీమల్లయ్య, శంకర్, కుమార్, ఎంపీటీసీలు లక్ష్మీనారాగౌడ్, లక్ష్మీరామాగౌడ్, మాధవి, పీఏసీఎస్ చైర్మన్ కైలాస్, నాయకులు పాల్గొన్నారు.

# కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

దుబ్బాక టౌన్, నవంబర్ 17 : బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ప్రజలను కోరారు. శుక్రవారం దుబ్బాక పట్టణంలోని పలు వార్డులతోపాటు చెల్లాపూర్ వార్డుల్లో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్లతోపాటు జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, దుబ్బాక మాజీ సర్పంచ్ వడ్లకొండ సుభద్రాశ్రీధర్, ఏఎంసీ వైస్ చైర్మన్ పద్మయ్య ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




చిట్టాపూర్ ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ రాజయ్య, రాష్ట్ర నాయకుడు శ్రీరాములు

**చిట్టాపూర్‌లో జోరుగా ఇంటింటి ప్రచారం..**

భూంపల్లి-అక్బర్‌పేట మండలం చిట్టాపూర్‌లో సర్పంచ్ రాజయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీరాములు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగం, వార్డు సభ్యులు స్వామి, దుబ్బాక లక్ష్మి, భాస్కర్, వెంకటేశ్, దాసు, ప్రభాకర్, బాలయ్య, సురేశ్, శేఖర్, కనకయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ సులోచనాస్వామి, దుబ్బాక మాజీ సర్పంచ్ సుభద్రాశ్రీధర్, బీఆర్ఎస్ శ్రేణులు



పట్టణంలో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ మీనా, బీఆర్ఎస్ మహిళా నాయకులు, కార్యకర్తలు

## ప్రభాకర్‌రెడ్డికి ముస్లింల మద్దతు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), నవంబర్ 17 : బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి అక్బర్‌పేట-భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన ముస్లింలు సంపూర్ణ మద్దతు తెలిపారు. శుక్రవారం మసీద్ ముస్లిం కమిటీ గ్రామ అధ్యక్షుడు ఎండీ రాజామోహద్దీన్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఏక గ్రీవ తీర్మానం చేశారు. అనంతరం భూంపల్లి గ్రామ ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్‌ను కలిసి తీర్మాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ముస్లిం కమిటీ సభ్యులు మెహబూబ్, షాదూల్, అజీమ్, ఎండీ షఫీ, సలీం, బాబుమీయా, అన్వర్, రజాక్, సయ్యద్, షాదుల్లా, బీఆర్ఎస్ నాయకులు కిషన్, బాలాచారి, శ్రీకాంత్, కిరణ్, అనిల్ పాల్గొన్నారు.



తీర్మాన పత్రాన్ని ఉపసర్పంచ్ ప్రభాకర్, శ్రీనివాస్ అందజేస్తున్న మసీద్ కమిటీ సభ్యులు